ప్రజాశక్తి
ఆదివారం 9 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కేంద్రమంత్రిగా చంద్రశేఖర్!

- చంద్రబాబు ప్రతిపాదనకు మోడీ అంగీకారం
- సుదీర్ఘ విరామం తరువాత గుంటూరు ఎంపీకి ఛాన్సు
- పదేళ్ల తరువాత ఉమ్మడి జిల్లాకు అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్ర మంత్రిగా ఆదివారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిసింది. కేంద్రంలో ఏర్పాటు కానున్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో టిడిపి, జనసేన కూడా భాగస్వామ్యం కావాలని తీసుకున్న నిర్ణయంతో గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్‌కు తొలిజాబితాలో స్థానం దక్కింది. టిడిపి అధినేత ఎన్‌డిఎకు ప్రతిపాదించిన జాబితాలో పెమ్మసాని పేరు కూడా ప్రముఖంగా ఉంది. ఈ ప్రతిపాదనను నరేంద్ర మోడీ ఆమోదించారని, ఎన్‌డిఎ కూటమి చర్చల్లో టిడిపికి ఇచ్చే మంత్రి పదవుల్లో పెమ్మసాని చంద్రశేఖర్ పేరు ఖరారైనట్లు గుంటూరులో ఎంపి కార్యాలయానికి సమాచారం అందింది. ఈ మేరకు చంద్రశేఖర్ అనుచరులు శనివారం సాయంత్రం ఢిల్లీ పయనమయ్యారు. రాష్ట్రంలో విజయం సాధించిన ఎంపిల్లో గుంటూరు ఎంపి పెమ్మసానికి అత్యధిక మెజార్టీ రావడం, అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి తోడ్పడటం, పార్టీకి విధేయుడుగా ఉండటం వల్ల చంద్రబాబు ఆయనకు ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిసింది. మొత్తం పోలయిన ఓట్లలో చంద్రశేఖర్‌కు 8,64,948 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్యకు 5,20,253 ఓట్లు వచ్చాయి.మొత్తం 3,44,695 ఓట్ల భారీ ఆధిక్యతతో ఆయన విజయం సాధించారు.

గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రవాసాంధ్రుడిగా రాజకీయాల్లోకి వచ్చిన చంద్రశేఖర్ గుంటూరు నుంచి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్న కొద్ది రోజుల్లోనే ప్రజల దృష్టిని ఆకర్షించారు. వినూత్నంగా ఆయన ప్రచారం ప్రారంభించారు. ఏడుగురు అసెంబ్లీ అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారంలో దూసుకుపోయారు. ఎన్నికల అఫిడవిట్‌లో రూ.5780 కోట్ల ఆస్తులను చూపడం ద్వారా దేశంలోనే అత్యంత ధనిక ఎంపీ అభ్యర్థిగా పేరొందారు. అయితే తన ఆస్తులను నిజాయితీగా చూపారని టిడిపి వర్గాలు ఆయన్ను ప్రశంసించాయి. ఎన్నికల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో చంద్రశేఖర్‌కు నాలుగుచోట్ల ఎమ్మెల్యేల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తర్వాత ప్రతి రౌండ్‌లోనూ చంద్రశేఖర్ ఆధిక్యత కనబర్చారు.

ఇదిలా ఉండగా పదేళ్ల తరువాత ఉమ్మడి జిల్లాకు కేంద్ర మంత్రి పదవి దక్కనుంది. అప్పటి బాపట్ల ఎంపి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు యుఎన్‌పిఎ ప్రభుత్వంలో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా అవకాశం దక్కింది. గుంటూరు ఎంపీగా గెలిచిన వారిలో కేంద్ర మంత్రి పదవి పొందిన వారిలో దాదాపు 50 ఏళ్లక్రితం కొత్త రఘురామయ్య ఒక్కరే కావడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నరసరావుపేట నుంచి గెలుపొందిన కాసు బ్రహ్మానందరెడ్డి, బాపట్ల నుంచి గెలిచిన దగ్గుబాటి పురందేశ్వరి, పనబాక లక్ష్మి కేంద్ర మంత్రులుగా పనిచేశారు. యుపిఎ హయాంలో రాజ్యసభ సభ్యుడు జెడి శీలం కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 2024 వరకు జిల్లా నుంచి ఎవ్వరూ కేంద్రమంత్రి పదవి పొందలేకపోయారు.

రాజధాని జిల్లాల్లో వైసిపి ఘోరపరాజయం
8 లో

ఈత సరదాకు మరో ఇద్దరు బలి

లింగంగుంట్ల వాగులోని గుంతలో కూరుకుపోయి విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి పెదకూరపాడు

వేసవి సెలవుల్లో కుటుంబాలకు ఆదరువుగా నిలుస్తూ గేదెలు కాసేందుకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులను ఈత సరదా విగత జీవులుగా మార్చింది. పెదకూరపాడు మండలం లింగంగుంట్లలో జరిగిన ఘటనపై స్థానికుల కథనం ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సారెకుక్క నీలాంబరం-నాగమణి దంపతుల పెద్దకుమారుడు ఈశ్వరయ్య (15) సిరిపురం జెడ్పీ పాఠశాలలో 9వ తరగతి పూర్తిచేశాడు. కుక్కమళ్ల ఏసుదాసు- కోటేశ్వరమ్మల కుమారుడు ప్రసంగి(16) పదో తరగతిలో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం వేచి ఉన్నాడు. వీరిద్దరూ శనివారం గేదెలు తోలుకుని లింగంగుంట్ల-చినమక్కెన గ్రామాల మధ్య ఉన్న దక్షిణ పొలానికి వెళ్లారు. రైల్వేట్రాక్ పక్కన ఉన్న వాగులో ఇటీవల వర్షానికి కురిసిన నీటి మడుగు నిండటంతో అందులో ఈత కోసమని దిగారు. అయితే ఆ నీటి గుంతలో నల్లమట్టి పేరుడు ఉండటంతో బురదలో కూరుకుపోయారు. కొద్దిసేపటికి అటుగా వచ్చిన వారు గట్టుపైన దుస్తులను గమనించిన గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. దీంతో పలువురు గ్రామస్తులు పరుగున అక్కడికి వచ్చారు. దుస్తుల ఆధారంగా ప్రమాదంలో చిక్కుకున్నవారెరో నిర్ధారణకు వచ్చి ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. నీటి అడుగు భాగంలో కూరుకుపోయిన విద్యార్థులను ఈతగాళ్లు వెతికి ఒడ్డుకు చేర్చారు. అయితే అప్పటికీ వారికి కొన ఊపిరి ఉండడంతో పెదకూరపాడులోని సీహెచ్సీకి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు సత్తెనపల్లికి తీసుకెళ్లాలని సూచించగా ఆ ప్రయత్నంలో ఉండగానే పిల్లలిద్దరూ చనిపోయారు. చదువుకుని చేతికందిరావాల్సిన బిడ్డలు ఇలా మృత్యువాత పడడంతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. ఇటీవల పెదకూరపాడు మండలంలోని కన్నెగండ్లలో సైతం ఇద్దరు విద్యార్థులు ఇదే తరహాలో మృత్యువాత పడగా బొల్లాపల్లి మండలం చక్రాయపాలెంలోనూ ఒ విద్యార్థి రెండ్రోజుల కిందట మృతి చెందాడు.

మృతులు ఈశ్వరయ్య, ప్రసంగి (ఫైల్)

మాట్లాడుతున్న బాబూరావు

ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో ఎన్నికైన కొత్త ప్రభుత్వం ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా బాబూరావు మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని, విభజన చట్టంలోని హామీల అమలుకు నిధులు కేటాయిస్తామని గత ప్రభుత్వాలు హామీఇచ్చినా ఆచరణలో అమలు జరగలేదన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అమలు చేయాలని కోరారు. వెంటనే రాజధాని పనులను చేపట్టాలని, ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పూనుకోవాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాశితులకు నష్టపరిహారానికి వెంటనే నిధులు కేటాయించాలని, మెగా డీఎస్సీ ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతోందని, ఖరీఫ్ సాగుకు సరిపడా విత్తనాలు, ఎరువులు, రైతుభరోసా కేంద్రాల ద్వారా అందుబాటులో వుంచాలని, కాల్వల్లో పూడిక, తూటుకాడ, గుర్రపుడెక్కను వెంటనే తొలిగించి, నీటి పారుదలకు అడ్డంకులు లేకుండా చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ జిల్లాలో పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌ను పూర్తిచేయాలని, నిధులు కేటాయించాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని, మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎం.రవి, ఎస్ఎస్.చెంగయ్య, కె.నళినీ కాంత్, నాయకులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, ఎల్.అరుణ, బి.కోటేశ్వరి పాల్గొన్నారు.

76 పొక్లెయినర్లతో కంప తొలగింపు

- పరిశీలించిన సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్
- కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పూర్తికి ఆదేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎపి సిఆర్‌డిఎ, అమరావతి స్మార్ట్ సిటీ పనులను అధికారులతో కలిసి సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్‌యాదవ్ శనివారం పరిశీలించారు. ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని మోడీ రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. శిలాఫలకం పరిసరాల్లో పిచ్చి మొక్కలు, కంప తొలగింపు, మ్యూజియంలో రాజధాని నమూనాల భద్రతపై అధికారులతో చర్చించారు. అమరావతిలో ట్రంక్ రోడ్ల వెంబడి, నిర్మాణంలో ఉన్న భవన సముదాయాల ప్రాంతాల్లో పెరిగిన ముళ్ల కంపలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇందుకు 76 జేసీబీలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేస్తున్న పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాయపూడిలో నిర్మాణంలో ఉన్న అమరావతి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను పరిశీలించి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేసారు. తదుపరి ఉద్దండరాయునిపాలెంలో అమరావతి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి నిరంతరాయంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఇక్కడ సెక్యూరిటీ గార్డులతో రక్షణ కల్పించాలని ఆదేశించారు.

ఉద్దండరాయునిపాలెంలో రాజధానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్

కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న చిత్రం

ఆర్టీఐ పరిరక్షణకు కృషి చేయాలి : కమిషనర్ సునీల్

ప్రజాశక్తి - మంగళగిరి

సమాచార హక్కు చట్టం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ అన్నారు. శనివారం రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ నేతత్వంలో ఎఫ్ఆర్‌టిఐ టీమ్ కమిషనర్ సునీల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వచ్చి 18 ఏళ్లు దాటినా దానిపై ప్రజలకు సరైన అవగాహన లేదన్నారు. అవగాహన కోసం కృషి చేస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐను అభినందించారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్, కార్యదర్శి బీబీ నరసింహారావు, జాతీయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, ఏపీ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ విక్టర్ పాల్, రాష్ట్ర కార్యదర్శి పి.శేఖర్‌బాబు, విజయవాడ సిటీ ప్రెసిడెంట్ పి.స్వామిదాసు, ఉపాధ్యక్షులు గంగాధర్, కృష్ణా జిల్లా నాయకులు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మన్నవ మోహనకృష్ణకు లోకేష్ కితాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి 25 సంవత్సరాలుగా గెలవని నరసరావుపేట నియోజక వర్గాన్ని గెలిపించటం కోసం నరసరావుపేట

పరిశీలకుడిగా ఎంతో కష్టపడి పని చేసి అలాగే అయన సొంత నియెాజకవర్గ మైన గుంటూరు పశ్చిమ లో కూడా టిడిపి విజయం సాధించటానికి శ్రమించిన మన్నవ మోహనకృష్ణను నారా లోకేష్ అభినందించారు. మంగళగిరి ఎమ్మెల్యేగా గెలు పొందిన నారా లోకేష్‌ని ఉండవల్లిలోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మన్నవ మోహన కష్ణ నారా లోకేష్ తో మాట్లాడుతూ యువగళంతో ప్రజల సమస్యలు తెలుసు కొని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, తెలుగుదేశం పార్టీ ఇంత అఖండ విజయం సాధించటంలో కీలకపాత్ర పోషించిన నారా లోకేష్‌కి శుభాకాంక్షలు అని అన్నారు.

ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఎపిఎస్‌ఆర్‌టిసి గుంటూరు-2 డిపోలో లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్ కలిగిన వారికి హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ప్రారంభించినట్లు డిపో మేనేజర్ యస్‌కె అబ్దుల్ సలామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవింగ్ స్కూల్‌లో ఇప్పటి వరకూ 14 బ్యాచ్‌లకు శిక్షణిచ్చామని, ప్రస్తుతం 15వ బ్యాచ్ కొరకు అడ్మిషన్లు ప్రారంభించామని తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్‌కి 16 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని, శిక్షణకు పేర్లు త్వరగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ డ్రైవింగ్ స్కూల్లో ప్రతిరోజూ ఒక గంటపాటు వాహనం యొక్క వివిధ భాగాల గురించి, వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్ల గురించి, రోడ్లపైన ఉండే పెయింటింగ్ మార్కుల గురించి, రోడ్ల ప్రక్కన ఉండే సైన్ బోర్డుల గురించి, రోడ్ల పక్కన ఉండే సిగ్నల్ బోర్డుల గురించి, సవివరంగా తెలియజేస్తారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ప్రాక్టికల్‌గా ప్రతి ఒక్కరితో 15 కిలోమీటర్లు బస్సును నడిపిస్తామని, వీడియో విజువల్స్ ద్వారా ప్రమాదాలు జరిగే తీరు చూయించి, వాటి నివారణపై వివరిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 8897371003, 7382894585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పోషక విలువలతో నోరూరించే నేరేడు...

ఈ పళ్లతో బహుళ ప్రయోజనాలంటున్న వైద్య నిపుణులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోషక విలువలు కలిగి నోరూరించే నేరేడు పండ్లు మార్కెట్లోకి వచ్చేశాయి. జూన్ నెల నుండి లభించే నేరేడు పండ్లను ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరని చెప్పవచ్చు. జూన్ నుండి ఆగస్టు వరకు లభ్యమయ్యే నేరేడు పండ్ల అమ్మకాలు ప్రస్తుతం జోరందుకున్నాయి. సీజన్లలో దొరికే పండ్లతో పాటు పోషకాల్లో రారాజుగా ప్రసిద్ధి చెందిన నేరేడుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. నేరేడు ఏలూరు, చిత్తూరు జిల్లాలో అధికంగా ఉంటాయని నేరేడులో హైబ్రిడ్ రకాలు రావడంతో దిగుబడి ఆశాజనకంగా ఉందని విక్రేతలు చెబుతున్నారు.

చెట్లకు నిగనిగ లాడుతూ కాయలు గుత్తులు, గుత్తులుగా కాసి కనువిందు చేస్తుంటాయి. నేరేడు పండ్లను విజయవాడ కేంద్రంగా చేసుకొని ఆయా ప్రాంతాలలో చిరు వ్యాపారులకు అందజేస్తారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పల్నాడు రోడ్డు స్టేషన్ రోడ్డు,మార్కెట్ కూడలితో పాటు గ్రామీణ ప్రాంతాలలో సైతం తోపుడు బండ్లపై విక్రయాలు జరుపుతున్నారు. కిలో రూ.200 నుండి రూ.220 వరకు విక్రయిస్తున్నారు. నేరేడు పండ్లు తినడంవల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా షుగర్ బాధితులకు మరింత ఉపయోగమని వైద్య నిపణులు చెబుతున్నారు.

నేరేడు పళ్ళతో బహుళ ఆరోగ్య ప్రయోజనాలు..

షుగర్ వ్యాధి నివారణకు దివ్య ఔషదంగా పని చేయడంతో పాటు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. నేరేడు గింజలు ఎండబెట్టి పొడి చేసి తీసుకోవడం వల్ల షుగర్ నిత్యం అదుపులో ఉంటుంది. నేరేడు పండ్లలో సోడియం, పొటాషియం, కాల్షియం, మాంగనీస్, జింక్, పాస్పరస్ లభిస్తాయి. విటమిన్ ఎ, సితో పాటు రైబోఫ్లేవిన్, అధికంగా ఉంటాయి. ముఖ్యంగా అధిక రక్తపోటు తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. యాంట్ అక్సిడెంట్ కాలేయ పని తీరును మెరుగుపరుస్తాయి. దంతాల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. దంతాలను, నోటి చిగుళ్లను దఢంగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉదర సంబంధ సమస్యలను కూడా తగ్గిస్తాయి. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మల,మూత్ర సంబంధ వ్యాధులను కూడా తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు తగ్గి, చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

నేరేడు పండ్లతో కొంత కాలం జీవనోపాధి
షేక్. సైదా, విక్రేత నరసరావుపేట

నేరేడు పండ్ల అమ్మకం ద్వారా చిరు వ్యాపారులకు కొంత మందికి రెండు నెలలపాటు జీవనోపాధి దొరుకుతుంది. సీజన్ వారి పండ్లు కావడం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండడంతో కొనుగోలుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. ఎటువంటి మందుల వినియోగమూ

లేకుండా సహజంగా లభించే నేరేడు పండు కొన్ని రోజుల పాటు చెడిపోకుండా నిల్వ ఉండే అవకాశం ఉండడంతో ఎటువంటి నష్టం వాటిల్లిదు. జూన్, జులై వరకు కూడా నేరేడే పండ్లు పుష్కలంగా లభిస్తాయి.

బ్రహ్మారెడ్డికి మంత్రిపదవి దక్కుతుందా?

పల్నాడు వాసుల దశాబ్దాల డిమాండ్ నెరవేరేనా?

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

పిన్నెల్లి కంచుకోటపై పసుపుజండా ఎగురవేసి సత్తా చాటిన జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మంత్రిపదవి వస్తుందని ఊహాగానాలు వినపిస్తున్నాయి. 20 సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గం పిన్నెల్లి కుటుంబం చేతిలో ఉంది. నియోజకవర్గాన్ని కంచుకోటగా మలుచుకున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎదురు నిలిచేవారే లేరనే స్థితి ఎన్నికలకు మందు ఉంది. అటువంటి నియోజకర్గంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ధీటుగా ఎదుర్కొని గత రికార్డులను బ్రేక్ చేసి 33,318 ఓట్ల బంపర్ మెజార్టీతో జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు. ఘన విజయం సాధించిన జూలకంటికి మంత్రి వర్గంలో చోటు లభిస్తుందని ప్రచారం నడుస్తుంది. బ్రహ్మారెడ్డి మంత్రిపదవి వచ్చే అవకాశంపై అనేక విశ్లేషనలు వస్తున్నాయి. 6 దశాబ్ధాలుగా పల్నాడు ప్రాంతం(మాచర్ల, గురజాల నియోజకవర్గాల)పై జూలకంటి కుంటుంబానిది బలమైన రాజకీయ ముద్ర అని, సర్పంచిగా ఎన్నికైతేనే లక్షలు కూడపెట్టుకుంటున్న రోజుల్లో, తండ్రి జూలకంటి నాగిరెడ్డి సమితి అధ్యక్షులుగా, రెండు సార్లు ఎమ్యెల్యేగా, తల్లి జూలకంటి దుర్గాంబ ఒక మారు శాసనసభ్యురాలుగా ఎన్నికైనా ఎటువంటి ఆస్థులు సంపాదించుకుపోగా, ఉన్న ఆస్థులు అమ్ముకుని నీతివంతమైన రాజకీయాలు నడిపారనే పేరు ఆకుటుంబానికి ఉంది. 1983 నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడుల్లా పార్టీకి సేవలు అందించారు. అత్యంత వెనుకబడిన ప్రాంతం పల్నాడు. మాచర్లకు మంత్రి పదవి వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి

చెందుతుందని ఇక్కడి ప్రజల దశాబ్ధాల డిమాండ్. 1983లో గురజాలలో టిడిపి తరుపున పోటిచేసి గెలిచిన జూలకంటి నాగిరెడ్డికి మంత్రిపదవి వస్తుందని ఆరోజుల్లో జోరుగా ప్రచారం నడిచింది. కానీ అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ అధ్యక్షులుగా నాగిరెడ్డిని నియమించారు. 1984 టిడిపి సంక్షోభంలో పల్నాడు ప్రాంతంలోని మాచర్ల నుంచి గెలిచిన కొర్రపాటి సుబ్బారావు నాదెండ్ల భాస్కర్‌రావుకు మద్దతుగా నిలవటం, గురజాల నుంచి గెలిచిన నాగిరెడ్డి రామారావు మద్దతుగా నిలవటం ద్వారా మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని ఆశించారు. కాని దక్కలేదు. ఇప్పుడు నాగిరెడ్డి కుమారుడు బ్రహ్మారెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఒక రకంగా చెప్పాలంటే ఎన్నికలముందు మాచర్లలో ఎదురులేని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధిపత్యాన్ని బ్రహ్మారెడ్డి ఎదుర్కొన తీరు రాష్ట్రంలో నిస్తేజంగా వున్న టిడిపి శ్రేణులులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చి, పోరాట స్పూర్తిని రగిలించాయి. ఇదే విషయాన్ని పలువురు రాష్ట్ర నాయకులు ఎన్నికల ప్రచార సభలో సైతం ప్రస్తావించారు. అందువలన తప్పక మంత్రి పదవి వస్తుందనే ఆశ పల్నాడు ప్రజల్లో వుంది. బ్రహ్మారెడ్డి సమర్ధతను, పల్నాడు వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకొని కొద్దిరోజుల్లో కొలువుతీరే నూతన ప్రభుత్వంలోని మంత్రివర్గలో బ్రహ్మారెడ్డికి చోటుకల్పించి, పల్నాటి అభి వృద్ధికి పాటు పడేటట్లుగా చేయాలని స్థానిక ప్రజలు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి- విలేకరులు

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి, విషాదానికి గురి చేసిందన తెలుగుదేశం సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మార్గదర్శి, ఈనాడు మొదలు అడుగుపెట్టిన ప్రతిరంగం, ప్రారం భించిన ప్రతి వ్యాపారంలో రామోజీరావు విజేతగా నిలిచారని అన్నారు. రామోజీ రావు అని ఘన నివాళులు అర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లిన

తాడేపల్లిలోని సీతానగరం పుష్కర ఘాట్‌లో రామోజీ రావు సైకత శిల్పం

ఆయన, రామోజీరావు పార్థివదేహానికి నివాళు లర్పించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక రైలు ప్రయాణంలో అన్న దాత పుస్తకంలో టేకు మొక్కల పెంపకం కథనం చూసి తాను మొక్కల పెంపకం వ్యాపా రం చేపట్టానని ఆ వ్యాపారం కూడా మార్గదర్శి చిట్ ఫండ్ చిట్ నగదుతో ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. రామోజీరావు మృతి బాధాకరమని నరస రావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో రామోజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నరసరావుపేట లోని ఎంపి లావు శ్రీకృష్ణ దేవ రాయలు కార్యాలయంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు పార్థివ దేహాన్ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సందర్శించి నివాళు లర్పించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పొన్నూరులోని టిడిపి కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. రామోజీ రావు మరణం తెలుగుజాతి తీరనిలోటని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

రామోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జాస్తి సరళ

పేర్కొన్నారు. పొన్నూరులోని టిడిపి కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటూరులోని పొన్నూరు రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లా డారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు జాగర్లమూడి శ్రీను, యలావుల అశోక్, ప్రభాకర్, వాణి, కొనకల సత్యం, దయారత్నం తదితరులు పాల్గొన్నారు. రామోజీరావు మృతిపై ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెనాలిలోని స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : జివి ఆంజనేయులు

ప్రజాశక్తి - నరసరావుపేట

అత్యధిక మెజారిటీతో వినుకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తొలి సారిగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు శనివారం నరసరావుపేటకు వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజ లకు రాక్షస, దరిద్ర, అరాచక పాలన తప్పి పోయిందని అన్నారు. గెలిపించిన ప్రజ లకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై పరి శ్రమలు అభివృద్ధి చేస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్ళని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి 164 సీట్లు సాధించి చరిత్ర సృష్టించిందని, ప్రజలు తమకు అత్యధిక మెజారిటీ ఇచ్చి తమను గౌరవించి గెలిపించారని సంతోషం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ తో పాటు అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. రెండు నెలల్లో గంజాయి గుట్కా విష యాలను సీరియస్‌గా తీసుకొని నిర్మూ లిస్తామన్నారు. ఇకపై గతంలో కంటే తమకు తమపై బాధ్యత పెరిగిందన ప్రతి ఇంటికి తాగునీరు అంది స్తామని, ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని, అమరావతి,పోలవరం పనులు త్రికరణ శుద్ధితో పూర్తి చేస్తామని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రం నుంచి నిధులు తెప్పి స్తామని, ముఖ్యంగా తన ధ్యేయం జన్మభూమి రుణం తీర్చుకోవడ మేనని దానికోసమే రాజకీయాలకు వచ్చా నని ఆయన గుర్తుచేశారు. రాజధాని విషయమే కాకుండా గోదావరి -పెన్నా నదుల అనుసంధానంతో పంటలకు నీరు అందేలా సహకారం తీసుకుంటానని, వరికపూడిసెలతో పాటు ఈ పనులన్నీ పూర్తి చేసి చూపిస్తామన్నారు.

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

ఖైనీ, గుట్కా నివారణకు చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం ఏర్పాటు రాష్ట్ర అభివృద్ధికి నాంది అని వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని దుర్వి నియోగం కాకుండా ప్రజలకు సేవ చేస్తామని అన్నారు. నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2 నెలల్లో ఖైని, గుట్కా నివా రణకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైసిపి ఎమ్మెల్యేలు అనేక అక్ర మాలకు పాల్పడ్డారని వీటిపై విచారణ జరుపు తామన్నారు. రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో చంద్రబాబు కీలక పాత్ర పోషించనున్నట్లు చెప్పారు.

తాళ్లపల్లిలో కూటమి విజయోత్సవాలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గంలో టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజారిటీతో గెలవడంతో తాళ్లపల్లిలో శుక్రవారం రాత్రి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ నియోజక వర్గం అధ్యక్షుడు పసుపులేటి బ్రహ్మానాయుడు మాట్లాడుతూ బ్రహ్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించటం తొ గ్రామలలో పండు గా వాతావరణం నెలకొందని అన్నారు.

కోవర్టులను పార్టీ నుండి బహిష్కరించాలి: కాంగ్రెస్

ప్రజాశక్తి -పెదకూరపాడు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గంటా గోపి

కాంగ్రెస్ పార్టీలోని కోవర్టులను పార్టీ నుండి బహి ష్కరించాలని పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు గంటా గోపి డిమాండ్ చేశారు. శనివారం పెదకూర పాడులో మీడియా సమావేశం నిర్వహించారు. గోపి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఓట మిని సహించలేని కాంగ్రెస్ పార్టీలోని కొందరు కోవర్టులు ఇష్టారీతిన మాట్లాడటం దుర్మార్గమన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కోవర్టులను తొలగించాలన్నారు. పిసిసి ప్రెసిడెంట్ షర్మిల రెడ్డి, పార్టీ ఇంఛార్జి మాణిక్యంఠాగోర్‌లను విమర్శించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం సుభాని, నియోకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పెర ఉదయశంకర్, మైనారిటీ నాయకుడు షేక్ మౌలి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పులిగొండ వెంకటరావు, గంటా తిరుపతిరావు, బలుసుపాటి గోపి, బలుసుపాటి నాగరాజు, జమ్మిశెట్టి మారుతీ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు కుంభా తిరు పతిరావు, కోపూరి సుభాని, షపి లు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని విద్యా సంస్థల బస్సులపై చర్యలు తీసుకోండి

నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కళాశాలలు, పాఠశాలలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫిట్ నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా బస్సులో అధిక మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్న బస్సులపై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా సాయి కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ అర్హత లేని డ్రైవర్లతో బడి బస్సులు నడుపుతున్న విద్యాసంస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యాసంస్థల తరపున ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.గత ఏడాది జిల్లాలో పలు ప్రాంతాలలో వాటిల్లిన ప్రమాదాలను దష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సాయి కుమార్ కుమార్ కోరారు.

పీఠాధిపతి శివస్వామితో మాట్లాడుతున్న శ్రావణ్ కుమార్

శైవక్షేత్రంలో చోరీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పరిధిలోని మందడం శివారు గ్రామం తాళ్లాయ పాలెంలో ఉన్న శ్రీ శైవక్షేత్రంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. ఆలయంలో శివుని వెండి పాదుకలు అపహరణకు గురయ్యాయి. తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం శైవక్షేత్రంకు వెళ్లి పీఠాధిపతి శివస్వామిని దొంగతనం గురించి అడిగి తెలుసు కున్నారు. దొంగలను త్వరితగతిన పట్టుకోవాలని సిఐ ఎస్ కె శుభానిని శ్రావణ్ కుమార్ కోరారు.శ్రావణ్ కుమార్ వెంట టిడిపి నాయకులు ధనేకుల సుబ్బారావు, బెల్లంకొండ నరసింహారావు, చిలకా బసవయ్య,కొండెపాటి సతీష్ చంద్ర (బుజ్జి) ఉన్నారు.

దాడిలో గాయపడిన చల్లా అంకారావు, వీర్ల కోటేశ్వరరావు, వీర్ల లక్ష్మయ్య

సోషల్ మీడియా పోస్ట్‌పై ఘర్షణ

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-ఈపూరు

సోషల్ మీడియా పోస్ట్ వివాదంలో మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో వైసీపీ, టిడిపి ఇరువర్గాలు పరస్పరం రాళ్ల రువ్వుకున్నాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వైసిపికి చెందిన కొండ వర్జు సుబ్రహ్మణ్యం గ్రామానికి చెందిన టిడిపి వారిని రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడంతో వివాదం జరిగి, పరస్పరం రాళ్ళు విసురుకున్నారు. ఈ సంఘటన సమాచారంతో ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ సిబ్బందితో గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. వినుకొండ రూరల్ సిఐ యు సుధాకర్ రావు గ్రామాన్ని సందర్శించి దాడి ఘటనపై ఆరా తీశారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.రాళ్ల దాడిలో వీర్ల కోటేశ్వరరావు తలకు గాయం కాగా చల్లా అంకారావు, వీర్ల లక్ష్మయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులు ఈపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

NOTICE

I, **SHAIK NIGHAR JANI BEGUM** (Old Name) R/o.H.No:1-36-47, Maruthi Nagar 3rd lane, Pattabi puram, Guntur AP-522006., have changed my name as **SHAIK JANI BEGUM** (New Name as per my aadhar card) **W/o.Shaik John Ahamed**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 13/2022

మాస్టర్ గురు ప్రణవ్, వయసు: 6 సం॥
తండ్రి: గురు ప్రసాద్,
మైనర్ రిప్రజెంటెడ్ బైహిజ్ మదర్/గార్డియన్
పి.రాజమ్మ, భర్త: గురు ప్రసాద్,
నివాసం: బి.402, సాయిదత్త అపార్ట్‌మెంట్స్,
ఈస్ట్ శ్రీనివాస కాలనీ, అమీర్‌పేట,
హైదరాబాద్-500038 ..... వాది

వర్సెస్

1.మానుకొండ గురవయ్య మరియు 7 ఇతరులు

4వ ప్రతివాది

మానుకొండ జయలక్ష్మి (జయలక్ష్మి నలమోతు)
భర్త: ఎన్.శ్రీనివాసరావు, వయసు: 37 సం॥
నివాసం: ఇంటి నెం: 6-81, గరికపాడు గ్రామం
కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

4వ ప్రతివాదిపై నోటీసు

పైనెంబరు గల దావా వాది ప్రతివాదులపై భాగహక్కు నిమిత్తం సదరు కోర్టులో దావా వేసియున్నారు. అయితే ఈ కేసులో నీవు కోర్టు ద్వారా వచ్చిన నోటీసులను తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 20-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి
వాది తరపు అడ్వకేట్,
మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 71/22

ఓ.ఎస్. 13/2022

మాస్టర్ గురు ప్రణవ్, వయసు: 6 సం॥
తండ్రి: గురు ప్రసాద్,
మైనర్ రిప్రజెంటెడ్ బై హిజ్ మదర్/గార్డియన్
పి.రాజమ్మ, భర్త: గురు ప్రసాద్,
నివాసం: బి.402, సాయిదత్త అపార్ట్‌మెంట్స్,
ఈస్ట్ శ్రీనివాస కాలనీ, అమీర్‌పేట,
హైదరాబాద్-500038 .... పిటీషనర్/వాది

వర్సెస్

1.మానుకొండ గురవయ్య మరియు 7 ఇతరులు

4వ రెస్పాండెంట్

మానుకొండ జయలక్ష్మి (జయలక్ష్మి నలమోతు)
భర్త: ఎన్.శ్రీనివాసరావు, వయసు: 37 సం॥
నివాసం: ఇంటి నెం: 6-81, గరికపాడు గ్రామం
కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

4వ రెస్పాండెంట్‌పై నోటీసు

పై నెంబరు గల కేసు పిటీషనర్/వాది రెస్పాండెంట్/ప్రతివాదులపై భాగహక్కు నిమిత్తం కోర్టులో దావా వేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా వచ్చిన నోటీసులను తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 20-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి
వాది తరపు అడ్వకేట్
మార్కాపురం

ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా నరసరావుపేట కాపురస్తుడు మారిశెట్టి వెంకటేశ్వర్లు కుమారుడు మధన్ మోహన్ రావు వలన సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని నాక్లయింటు క్రింది రైతులనుండి కొనుగోలు చేయుటకు ఆసక్తిని కనబరిచి యున్నారు. కావున ఈక్రింది షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు/ కోర్టు జప్తులు/ తనఖాలు / వివాదాలు యున్న యెడల రిజిష్టరు పోస్ట్ తిరుగురశీదు ద్వారా ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపు ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు. గడువు తేదిలోపు ఈ ఆస్తికి సంబంధించి ఎటువంటి అభ్యంతరములు లేనియెడల నాక్లయింటు ఈ ఆస్తిని చట్టప్రకారం నిష్పేచిత ఆస్తిగా గుర్తిస్తూ నా క్లయింటు క్రింద ఆస్తిని కొనుగోలు చేయబడును. గడువు ముగిసిన తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటు ను బైండోవర్ చేయజాలవు.

రైతుపేరు:- పేరం నారపరెడ్డి (తండ్రి) జోగిరెడ్డి, కంభంపాడు, నూజెండ్ల మడలం, పల్నాడు జిల్లా.

షెడ్యూలు -1 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.329-5, 410 (యల్.పి.యం నెం.494) లో య.3-76ట్లు భూమికి హద్దులు
తూర్పు :- నవులూరి శివనాగిరెడ్డి భూమి
దక్షిణం :- ఉయ్యాల వెంకటేశ్వర్లు భూమి
పడమర :- దారి ఉత్తరం :- పేరం జోగిరెడ్డి భూమి

షెడ్యూలు -2 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.392-42, 404, (యల్.పి.యం నెం.474) లో య.1-96ట్లు భూమికి హద్దులు
తూర్పు :- దారి దక్షిణం :- గంగినేని నాగేశ్వరరావు వగైరాల భూమి పడమర :- పేరం అంజిరెడ్డి భూమి
ఉత్తరం :- పేరం బాలగురవారెడ్డి భూమి

రైతుపేరు:- పేరం బాల గురవారెడ్డి (తండ్రి) జోగిరెడ్డి, కంభంపాడు, నూజెండ్ల మడలం, పల్నాడు జిల్లా.

షెడ్యూలు -3 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.228, (యల్.పి.యం నెం.1293) లో య.2-90ట్లు భూమికి హద్దులు
తూర్పు :- దారి దక్షిణం :- పేరం నారపరెడ్డి భూమి
పడమర :- పేరం అంజిరెడ్డి వగైరాల భూమి ఉత్తరం :- సంకెల కోటేశ్వరరావు భూమి

షెడ్యూలు -4 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.404 (యల్.పి.యం నెం.2127) లో య.1-92ట్లు భూమికి హద్దులు
తూర్పు :- పేరం జోగిరెడ్డి భూమి
దక్షిణం :- పేరం నారపరెడ్డి భూమి
పడమర :- పేరం నారపరెడ్డి భూమి ఉత్తరం :- దారి

రైతుపేరు:- పోలూరి ఇంద్రసేన్ (తండ్రి) కిషోర్ కుమార్, కంభంపాడు, నూజెండ్ల మడలం, పల్నాడు జిల్లా.

షెడ్యూలు -5 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే నెం.339-1-, 392-10 (ఎల్.పి.యం.నెం.493) లో య.1-82ట్లు మరియు సర్వే నెం.329-4, 339-1-1, 392-10 (ఎల్.పి.యం.నెం.2179)లో య.2-28ట్లు భూమికి హద్దులు
తూర్పు :- పేరం కొండారెడ్డి భూమి దక్షిణం :- పేరం జోగిరెడ్డి భూమి పడమర :- పోలూరి హనుమంతరావు భూమి ఉత్తరం :- గంగిరెడ్డి నాగిరెడ్డి భూమి

రైతుపేరు:- పోలూరి హనుమంతరావు (తండ్రి) శేషగిరిరావు, కంభంపాడు, నూజెండ్ల మడలం, పల్నాడు జిల్లా.

షెడ్యూలు -6 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.329-4, 339-1-1బి, 392-10 (యల్.పి యం.నెం. 492) లో య.4-10ట్లు భూమికి హద్దులు
తూర్పు :- పోలూరి ఇంద్రసేన్ భూమి దక్షిణం :- పేరం జోగిరెడ్డి భూమి పడమర :- పోలూరి వెంకట సాయి సూర్యనారాయణ భూమి,
ఉత్తరం :- కాసుల రామారావు భూమి

రైతుపేరు:- పోలూరి వెంకట సాయి సూర్యనారాయణ (తండ్రి) రామకృష్ణ పరమహంస, కంభంపాడు, నూజెండ్ల మడలం, పల్నాడు జిల్లా.

షెడ్యూలు -7 :- గుంటూరు జిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.రి కంభంపాడు గ్రామ పంచాయితీ సర్వే.నెం.329-10-6, 339-1-1బి, 406 (యల్.పి.యం నెం.491) లలో య.4-09ట్లు భూమికి హద్దులు
తూర్పు :- పోలూరి హనుమంతరావు భూమి
దక్షిణం :- పేరం జోగిరెడ్డి భూమి
పడమర :- వెన్ను చిన్న వెంకటేశ్వర్లు భూమి
ఉత్తరం :- కమలకుంట నాసరయ్యా

యలవర్తి శ్రీనివాసరావు, న్యాయవాది,
స్థలం :- వినుకొండ **వినుకొండ, పల్నాడు జిల్లా.**
తేది.08-06-2024 సెల్ నెం.**9440835056,**

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

50 ఏళ్లకు పైగా విజయపథంలో జైభారత్

ప్రజాశక్తి-క్రోసూరు

ఐదు దశాబ్దాల సుదీర్ఘ విద్యాసేవలో జై భారత్ స్కూల్ గ్రామీణ విద్యా వికాస లక్ష్యంతో క్రోసూరు గ్రామంలో 1973 సంవత్సరంలో ఆదర్శ విద్యావేత్త తిప్పిరెడ్డి చంద్రమౌళిరెడ్డి జై భారత్ ట్యుటోరియల్ కాలేజి పేరుతో కేవలం 60 మంది విద్యార్థులతో ఒక విద్యాసంస్థ ప్రారంభించారు. ఆనాటి నుంచి క్రోసూరు పరిసర గ్రామాల్లో విద్యావ్యాప్తి కోసం అవిరళ కృషి సల్పుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎన్ని కష్టాలెదురైనా మొక్కవోని దీక్ష, పట్టుదలతో ఈ ప్రాంత ప్రజలను విద్యా వంతులను చేయడానికి ఇప్పటికీ కృషిని కొనసాగిస్తున్నారు.

ఆయన కుమారుడు తిప్పిరెడ్డి జైనేంద్రారెడ్డి ఉన్నత విద్యను అభ్యసించిన తరువాత 1992 సంవత్సరంలో రంగ ప్రవేశం చేసి నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టారు. గ్లోబలైజేషన్ వల్ల విద్యా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ముందుకు అడుగులేస్తూ జైభారత్ స్కూల్ విద్యా విధానంలో సమూలమైన మార్పులు తెచ్చారు. విద్యా రంగాన్ని ఆవహించిన కార్పొరేట్ వ్యవస్థల పోటీ నుంచి తట్టుకుని నిలబడే విధంగా జైభారత్ విద్యాసంస్థను బలోపేతం చేశారు. మెట్రోపాలిటిన్ సిటీల్లో ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ ప్రమాణాలను అతి తక్కువ ఫీజులతో అందిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు.

ఐఐటి ఇంజినీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థులు రాణించేందుకు ఈ-అభ్యాస్ ఐఐటి అకాడమీ హైదరాబాద్ భాగస్వామ్యంతో ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులు జైభారత్ స్కూల్‌లో పదేళ్ల నుండి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఐఐటి అకాడమీ నిర్వహించే రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పోటీల్లో జై భారత్ విద్యార్థులు ప్రతి సంవత్సరం అనేక రాష్ట్రస్థాయి అవార్డులు సాధిస్తూనే ఉన్నారు. కేంద్రమాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ నుండి అనేక మంది జైభారత్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అవార్డులను అందుకున్నారు. జైభారత్ స్కూల్ డైరెక్టర్ టి.జైనేంద్రారెడ్డి 'స్టేట్ లెవెల్ బెస్ట్ ప్రామిసింగ్ ఐఐటి స్కూల్' అవార్డు అందుకున్నారు. విద్యార్థుల్లో కమ్యునికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీషు నైపుణ్యాలను పెంచేందుకు ఐఎల్ఎం (ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్) బెంగుళూరు భాగస్వామ్యంతో అనేక రకాల ప్రోగ్రామ్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులను గ్రూప్ డిస్కషన్స్, కాన్వర్‌జేషన్స్, డిబేట్, ఎలక్యూషన్, మొదలగు అంశాల్లో తీర్చిదిద్దుతున్నారు. దీనివల్ల విద్యార్థులు ఉద్యోగ అన్వేషణ సమయంలో ఇంటర్వ్యూలు దీటుగా ఎదుర్కొనగల శక్తి సాధిస్తారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో పాల్గొన్న జైభారత్ విద్యార్థి షేక్ రయ్యాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 306 ప్రాజెక్టులకుగాను 240 ప్రాజెక్టులతో విద్యార్థులు పాల్గొనగా వీటిల్లో అత్యుత్తమంగా ఉన్న 24 ప్రాజెక్టులను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నుండి వచ్చిన ముగ్గురు పరిశీలకుల బృందం జాతీయ స్థాయికి ఎంపిక చేసింది. ఈ 24 మంది విద్యార్థుల్లో జైభారత్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి షేక్ రయ్యాన్ ఉండడం గమనార్హం. రయ్యాన్‌కు గైడ్‌గా టీచర్ షేక్ కదీర్ వ్యవహరించారు. ఇదిలా ఉండగా ఇటీవల జెఇఇ మెయిన్స్‌లో 99.80 శాతంతో ప్రతిభ చాటిన భాష్యం విద్యార్థి పులిపాటి సాద్విక్ కూడా జైభారత్ స్కూల్ పూర్వ విద్యార్థే. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు జైభారత్‌స్కూల్లో చదివిన సాద్విక్ పదో తరగతిలో 586 మార్కులు సాధించాడు.

చదువుతో పాటు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ (కరాటే, కర్రసాము, నాన్‌చాక్)లో ఆట పాటలతో ప్రత్యేక శిక్షణిస్తున్నారు. రెండెరాల సువిశాలమైన ప్రాంగణంలో, విశాలమైన తరగతి గదుల్లో, అన్ని రకాల ప్రయోగశాలలతో, ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో, అంతర్జాతీయ ప్రమాణాలు, అధునాతన సౌకర్యాలతో సామాన్యులకు అందుబాటులో జైభారత్ విద్యా సంస్థను నిర్వహిస్తున్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని టి.జైనేంద్రారెడ్డి తెలిపారు. మొత్తం 125 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 118 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు కాగా 14 మంది 570 పైన మార్కులు సాధించారని, 71 మంది 500పైన మార్కులు సాధించారని అన్నారు. జవ్వాజి మోహన 585 మార్కులు మొదటి స్థానం, పొన్నెకంటి తేజో అహల్య 583 మార్కులతో రెండోస్థానం, జకియా సుల్తానా, అనుముల తిలక్‌రెడ్డి 582 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. గణితంలో 100కి 100 మార్కులు 15 మంది విద్యార్థులు, 99 మార్కులను 14 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.

భానోదయ విద్యా సంస్థల్లో సమగ్ర విద్య

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించేందుకు ప్రాథమిక స్థాయి నుండే క్రీడల్లో, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహిస్తే వారి భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని పిడుగురాళ్ల భానోదయ విద్య సంస్థల అధినేత శివారెడ్డి అన్నారు. చదువు విషయంలోనే విద్యార్థులు పోటీ పడేలా యాజమాన్యాలు ప్రాధాన్యమిస్తున్నాయని, అయితే మానసిక ఉల్లాసానికి క్రీడలూ ముఖ్యమని అన్నారు. తమ విద్యా సంస్థల్లో క్రీడలతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ విద్యార్థులు ఓవరాల్ ఛాంప్‌గా నిలిచారని గుర్తు చేశారు. ప్రత్యేకత ప్రణాళికతో కూడిన విద్యను అందించడంలో భానోదయ ముందుంటుందని, ఐటిఐలో ప్రత్యేకమైన అకడమిక్ ప్రణాళిక కలిగిన విద్యా సంస్థ ఒక్క భానోదయ విద్యాసంస్థ అని చెప్పారు. తమ విద్యాసంస్థలో పిల్లలు చేరిన మొదటి రోజు నుండి గమనించడం మొదలుపెట్టి మూడు నెలల తర్వాత బేరీజు వేసుకోవాలని, ప్రతిమూడు నెలలకూ ఇలా పరిశీలించుకుని వారిలో పురోగతి లేకుంటే ఉచితంగా చదువు చెప్పటానికి భానోదయ సిద్ధమని చెప్పారు.

విద్యసంస్థల ప్రత్యేకతలు : మంచి హ్యాండ్ రైటింగ్ నేర్పించడం, కమ్యూనికేషన్ స్కిల్స్ కోసం స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, ఒకటో తరగతి నుండి ఓరల్‌మ్యాథ్స్ చేయించడం, కంప్యూటర్ విద్యతోపాటు డిజిటల్ క్లాసులు, ప్రతి విద్యార్థికీ లక్ష్యాన్ని నిర్దేశించడం, పల్నాడు ప్రాంతంలో తొలిసారిగా స్కూల్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ద్వారా పిల్లల స్థితిని తెలియజేయడం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో ప్రతిభా అవార్డును భానోదయ సొంతం చేసుకుంది.

సిబిఎస్ఇ సిలబస్‌తో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో అత్యుత్తమ విద్య

ప్రిన్సిపాల్ ఫా:ఇన్నారెడ్డి

ప్రజాశక్తి-రాజుపాలెం

సిబిఎస్ఇ బోర్డు ద్వారా గుర్తింపు పొంది గ్రామీణ ప్రాంతంలో నిర్వహించ బడుతున్న ఏకైక పాఠశాల ఎస్ఎఫ్ఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఒక్కటేనని ప్రిన్సిపాల్ ఫా:ఇన్నారెడ్డి అన్నారు. సత్తెనపల్లి-పిడుగురాళ్ల హైవే పక్కన మండల కేంద్రమైన రాజుపాలెంలో స్థాపించబడిన పాఠశాల ఎల్‌కెజి నుండి పదో తరగతి వరకు సిబిఎస్ఇ సిలబస్‌ను ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పదెకరాల సువిశాలమైన స్థలంలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసానికి ప్రధానమైన క్రీడలకూ ప్రాముఖ్యత ఇస్తున్నామని చెప్పారు. అన్ని క్రీడలూ ఆడుకోవడానికి వీలుగా విశాలమైన క్రీడా మైదానం ఉందన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో నిబద్ధతతో తమ ఉపాధ్యాయ బృందం పని చేస్తోందని, అర్హత, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. అత్యుత్తమ లైబ్రెరీ, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను విద్యార్థుల కోసం అందుబాటులో ఉంచామన్నారు. రాజుపాలెం, బెల్లంకొండ, క్రోసూరు మండలాల నుండి వచ్చే విద్యార్థుల కోసం బస్ సదుపాయమూ ఉందన్నారు. విద్యార్థుల చక్కని భవిష్యత్ కోసం ఎస్ఎఫ్ఎస్ పాఠశాల మంచి ఎంపికని చెప్పారు.

అనతి కాలంలోనే అత్యుత్తమ పాఠశాలగా

తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న సాయితేజ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల

పాఠశాల డైరెక్టర్ దూపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-దుర్గి

సరళమైన విధానంలో విద్యాబోధన, అత్యుత్తమ ఫలితా లతో స్థాపించి అతి తక్కువ సమయంలో దుర్గి మండలంలో అగ్రగామిగా తమ పాఠశాల దూసుకెళ్తోందని సాయితేజ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ దూపాటి శ్రీనివాసరావు అన్నారు. తమ పిల్లలకు మంచి విద్యను అందించి, ఉన్నత స్థానాల్లో నిలపాలని ప్రతితల్లిదండ్రులూ కోరుకుంటారని, వారి కలను సాకారం చేసేలా విద్యార్థులను తాము తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, వారికి సులభంగా అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తున్నామని చెప్పారు. స్కూల్‌ను స్థాపించిన నాలుగేళ్లలోనే మంచి ఫలితాలతో అత్యుత్తమ పాఠశాలగా నిలిచామన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని రాళ్లపల్లి మహేశ్వరి 579 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే ప్రణాళికా బద్ధంగా విద్యను అందిస్తున్నామని, ఒక క్లాసులో అందరూ ముందువరసలో ఉండరని, విద్యలో వెనుకబడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా తర్ఫీదును ఇస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఉన్నత స్థానాలు అధిరోహించాలంటే చదువే సరిపోదని, దానితో పాటు ధైర్యం, క్రమశిక్షణ, పోటీతత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్, దృఢత్వం అవసరమని చెప్పారు. వీటికోసం కరాటే, క్రీడలు, స్టేజ్ స్పీచ్, మెడిటేషన్, సంగీతంతోపాటు ప్రతినెలా పరీక్షలు నిర్వహిస్తూ పోటీ తత్వాన్ని పెంచుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్‌లో మాట్లాడే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. స్కూల్లో హాస్టల్ వసతి ఉన్నదని, బాల, బాలికలకు వేరువేరుగా వసతి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నామని, హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామిని తెలిపారు.

పోటీ పరీక్షలకు కేరాఫ్ ఆర్.కె.సర్.వివేకానంద స్కూల్

మంజునాథ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు ప్రాంతంలో పోటీ పరీక్షలంటే తొలుత గుర్తుకువచ్చే పేరు ఆర్.కె.సర్.వివేకానంద స్కూల్ అని పాఠశాల డైరక్టర్ ఎ.రామకృష్ణ అన్నారు. ఇ-అభ్యాస్ అకాడమీ హైదరాబాద్ వారిచే నిర్వహించబడే పోటీ పరీక్షల్లో భాగంగా రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో మెదటి 10లోపు స్టేట్ ర్యాంకులను తమ విద్యార్థులు 29 మంది సాధించారని చెప్పారు. అర్యభట్ట మెంటల్ ఎబిలిటి టెస్ట్‌లో మెదటి 10లోపు స్టేట్ ర్యాంకులనూ 17 మంది సాధించారని, రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ అప్టిట్యూడ్ టెస్ట్ పరీక్షలో మెదటి 10లోపు స్టేట్ ర్యాంకులు 8 మంది తెచ్చుకున్నారని వివరించారు. అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ విజయవాడ నిర్వహించే గణిత ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయి మెదటి మూడు ర్యాంకుల్లోపు సాధించిన వారిలో తమ విద్యార్థులు 12 మంది ఉన్నారని తెలిపారు. తమ సంస్థలో విద్యార్థులకు సమాజంలోని అన్ని విషయాలపైనా అవగాహన కల్పిస్తామని, ప్రజా సమస్యలపై అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసే పద్ధతులనూ చెబుతామని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ గురించి వివరించడం, విద్యార్థి దశ నుండే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం వంటివి చేస్తామన్నారు. విద్యార్థులను ప్రతిరోజూ స్టేజిపై మాట్లడించడం ద్వారా స్టేజ్, మైక్ ఫియర్ లేకుండా చేస్తామన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ వారు రాణించేలా తీర్చిదిద్దడం తమ ప్రత్యేకతన్నారు.

చదువుల్లో పల్నాడు జిల్లా పరుగులు

మురుగునీరు రోడ్లపైకి..

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే మురుగునీరు రోడ్లమీదకు ప్రవహిస్తోంది. పట్టణంలో మురుగు నీటి కాల్వవలు సక్రమంగా లేకపోవడంతో ముగునీరు పోయే మార్గం లేక ఎక్కడి కక్కడ రోడ్లపైనే నిలుస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని నాగన్నకుంట ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు రోడ్లమీద ప్రవహిస్తూ ప్రజలు నడిచేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో కూరగాయల మార్కెట్ ప్రాంతంలో మురుగు నీరు పోయేందుకు వాగు ఉండేది. 35 సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపల్ అధికారులు మురుగునీటి వాగులు పూడ్చి కాంప్లెక్స్ నిర్మించారు. మురుగునీరు పోయేందుకు కూరగాయల మార్కెట్ నుండి నాగన్న కుంట మీదుగా వెంకటపతి కాలనీ సమీపంలోని డ్రైనేజీ కాలువలోకి చేరే విధంగా మురుగు కాల్వ నిర్మాణం చేపట్టారు. అనంతరం డ్రైనేజీ కాల్వను రఘురాంనగర్ వరకు విస్తరించారు. పట్టణంలో ఉన్న మురుగునీటితో పాటు వర్షపు నీరు కూడా డ్రైన్ ద్వారా నరసరావుపేట చెక్ పోస్టు సమీపంలో ఉన్న వాగులోకి చేరుతుంది. పట్టణం విస్తరించడం, డ్రైనేజీ కాలువలు ఆక్రమణకు గురికావడంతో పాటు చెత్తా చెదారం పేరుకుపోయి మురుగునీరు రోడ్ల పైకి చేరుతున్నాయి. మురుగు కాలువల్లో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు.కల్వర్టులు నిర్మించకపోవడం, డ్రైనేజీ కాల్వ ఎత్తు పెంచకపోవడం వల్ల, వర్షాకాలంలో మురుగునీటితో ప్రజలు సహజీవనం చేస్తున్నారు. భారీ వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాలైన నాగన్న కుంట శివారు కాలనీలు నీట మునిగి ప్రజలు నిరాశ్రయులవుతున్నారు. మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పూడిక తీయకుండా కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పేరుకుపోయిన మురుగును తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సత్తెనపల్లిలో చిన్నపాటి వర్షానికే మురుగు కాల్వల్లో నీరు రోడ్డు పైకి చేరిన చిత్రం

పేరుకుపోయిన చెత్త..

'చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం'

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా జివి ఆంజనేయులు విజయం సాధించిన సందర్భంగా పట్టణ టైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె బాంద్ టైలర్ ఆధ్వర్యంలో శనివారం భారీ కేక్ కట్ చేశారు. స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్‌లోని కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బాంద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ టైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు, రబ్బాని , తుమ్మ నారాయణ, సయ్యద్ జిలాని, అంజయ్య, వందనం , ఖాసిం, దర్జీలు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గం కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల చరి త్రలో మొదటిసారి 33,318 అఖండ మెజారిటీతో గెలు పొందడంతో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయ కులు ఇర్ల సురేష్, విజయ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలసి మాచర్ల పట్టణంలోని బస్టాండ్లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయంలో నూట ఒక్క కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని, మాచర్ల నియోజకవర్గం లో జూలకంటి బ్రహ్మానందరెడ్డికి అఖండ విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మారెడ్డికి మంత్రిపదవి దక్కాలని కోరుకున్నారు.

ప్రజలు గొప్ప విజయం అందించారు

ప్రజాశక్తి - బెల్లంకొండ

రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ కి భారీ విజయాన్ని అందించారని ఈ విజయంతో మంచి పాలనను ప్రజలకు అందిస్తామని బెల్లంకొండ మండల టిడిపి కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శనివారం మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్.డి.ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మండలంలో ఎక్కడ దాడులకు పాల్పడవద్దని తెలియజేశారు.కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు.ప్రజలు మనకు తిరుగులేని విజయాన్ని ఇచ్చారని కాబట్టి ఆనందంతో విజయోత్సవాలు జరుపుకోవాలని భౌతిక దాడులు ఆస్తులపై దాడులు చేయవద్దని కోరారు.గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్సీపి పార్టీ చేసిన అరాచకాలకు ఫలితంగానే ప్రజలు తెదేపాకు ఇంతటి తీర్పును ఇచ్చారన్నారు.కాబట్టి ఎన్డీఏ భాగస్వాములైన ప్రతి ఒక్కరూ సమన్వయంతో మందుకు సాగాలని తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అభివద్ధికి తన వంతు కృషి చేస్తానని నరసరావుపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం రొంపిచర్ల మండలంలోని విప్పర్లపల్లి, కొనకంచివారిపాలెం గ్రామాల్లో జరిగిన పలు శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు. ఆయా శుభకార్యాలలో చిన్నారులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని అవినీతి రహిత పాలనకు తన వంతు కృషి చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు.

అరవిందబాబును సత్కరిస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్

వ్యాపారులకు అండగా ఉండండి

అరవిందబాబుకు రైస్ మిల్లర్స్ వినతి

నరసరావుపేట నియోజకవర్గంలో వ్యాపార వర్గాలకు అన్ని విధాలా అండగా ఉండాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కోరారు. ఈ మేరకు శనివారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఊరా భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ధాన్యం కొరత నెలకొన్న నేపథ్యంలో రైస్ మిల్ నిర్వహణ భారంగా మారిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం కొనుగోలు చేయడం రవాణా ఖర్చులు ఇతర పన్నులు భారంగా మారాయన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపి రాయపాటిని సత్కరిస్తున్న అరవిందబాబు

సాంబశివరావుకు అరవిందబాబు కృతజ్ఞతలు

గెలుపు కోసం తోడుగా నిలిచిన టిడిపి నాయకులకు, కార్యకర్తలలకు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అరవిందబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మాజీ ఎంపి టిడిపి సీనియర్ నాయకులు రాయపాటి సాంబశివరావును గుంటూరులోని రాయపాటి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. రెండు దశాబ్దాలుగా టిడిపి అధికారంలో లేకపోయినా నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయడానికి అండగా నిలిచిన రాయపాటి ప్రోత్సాహాన్ని మరచిపోలేనన్నారు. ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో భీతావాహ వాతావరణం సృష్టించినా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కడా సంయమనం కోల్పోకుండా చేశారన్నారు. రాయపాటి లాంటి సీనియర్ నాయకులు తోడుగా ఉండడం,వారి సలహాలు సూచనలతోనే ఎన్నికల్లో ఘన విజయాన్ని సొంతం చేసుకున్నామన్నారు. ఇదే విధమైన ప్రోత్సాహం ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు.

వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు అరికట్టండి : మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో వైసిపి నాయకులు కార్యకర్తలపై టిడిపి వర్గీయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేట లోని తన నివాసం నుండి సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్ల వైసిపి పాలనలో పల్నాడు ప్రజలు ప్రశాంతంగా ఉందన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని అన్నారు.

వైసిపి హయాంలో గురజాల నియోజకవర్గంలో ఎన్నో అబివృద్ధి పనులు చేపట్టామని గెలిచినా ఓడినా ఎప్పుడూ తాను ప్రజలతోనే ఉంటానన్నారు. తమ కార్యకర్తలతో మాట్లాడి ఎక్కడ తప్పు జరిగిందో చర్చించుకొని ప్రతిపక్ష నాయకుడిగా మళ్లీ ప్రజల్లో ముందుకు సాగుతానన్నారు. గురజాల నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో దాడులు నిత్య కత్యం అయ్యాయని పోలీసులు స్పందించి దాడులు అరికట్టాలన్నారు. దాడులపై త్వరలో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. వైసిపి నాయకులు , కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటుంది

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును మేము శిరసావహిస్తామని గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు.

గురజాల నియోజకవర్గంలో గడిచిన 5 సంవత్స రాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. నియోజవర్గంలో వైసిపి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని పోలీసులు తక్షణమే చర్యలు తీసు కోవాలని అన్నారు. కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని వారికి వైసిపి ఎప్పుడూ తోడుగా ఉంటుదని అన్నారు.

పదవి లేకపోయినా ప్రజలతో ఉంటా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గత పదేళ్లుగా పార్టీకి తనకి వెన్నంటి నిలిచి తనతో నడిచిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా నని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలుడిన తర్వాత తొలిసారిగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని వైసిపి కార్యా లయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వెలువడిన ప్రజా తీర్పును శిరసావహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు, ఎంపిగా గెలిచిన లావు శ్రీకృష్ణదేవరాయలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గత 10 ఏళ్లలో 2 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానిని చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం చూసి నియోజకవర్గ ప్రజలు 3వ సారి కూడా తనకు ఎమ్మెల్యేగా అవకాశమిస్తారని అనుకున్నట్లు చెప్పారు. ఎన్నికల ఫలితాలు చూసి నాయకులు,కార్యకర్తలు నిరు త్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అరవిందబాబు కృషి చేయాలని, అందుకు తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు.

ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణంలో కదలిక

- మూడెకరాల్లో రూ.350 కోట్ల అంచనాలతో 2017లో పనులు ప్రారంభం
- వైసిపి పాలనలో అర్థాంతరంగా నిలిపివేత
- కొన్నేళ్లపాటు మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- స్థానికుల ఆందోళనతో మూణ్ణెల్ల కిందట మళ్లీ పనులు

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధాని పరిధిలోని తుళ్ళూరులో ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌కు వెనుక వైపు కొద్దిదూరంలో ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణ పనులు కొద్దిరోజులుగా జరుగుతున్నాయి. 2017 డిసెంబర్ 28న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోరెన్సిక్ ప్రయోగశాలకు శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం రూ.350 కోట్లు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3 ఎకరాలను కేటాయించింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ రిసోర్సెస్ బ్యూరో కార్యాలయం ఉంది. అదే తరహా కార్యాలయాన్ని మరింత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాలని తలపెట్టారు.

తుళ్లూరులో నిర్మాణంలో ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల భవనం

2019 ఎన్నికల్లో టిడిపి అధికారం కోల్పోయి వైసిపి రాష్ట్ర అధికార పగ్గాలు చేపట్టడంతో ప్రయోగశాల నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. దీంతో ప్రయోగశాల భవనం మందు బాబులకు నిలయంగా మారింది. భవనం పరిసరాలలో పిచ్చిమొక్కలు, కంప చెట్లు పెరిగి అడవిలా తయారైంది. రైతులు, స్థానికుల ఆందోళనతో మూడు నెలల క్రితం పనులు మొదలయ్యాయి. శాస్త్రీయమైన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిజమైన నేరస్తులను గుర్తించడానికి అవసరమైన ఆధారాలు సేకరించడంలో, దర్యాప్తులో కీలకమైన అంశాలు పసిగట్టడంలో ఫోరెన్సిక్ ప్రయోగశాల కీలకం. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నేషనల్ సైన్స్ రిసోర్సెస్ బ్యూరో ఏర్పాటు చేయాలని టిడిపి ప్రభుత్వం భావించింది. రాష్ట్రంలో నేరాలకు సంబంధించిన అంశాలే కాకుండా దేశంలో ఎలాంటి కేసుకు సంబంధించైనా ఆధారాలు విశ్లేషించేలా ప్రయోగశాలకు రూపకల్పన చేశారు. డిఎన్ఎ, సైబర్, బయో మెట్రిక్, బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఆరు ఎక్సలెన్స్ కేంద్రాలు, శిక్షణ, పరిశోధన, అభివృద్ధి విభాగాల ఏర్పాటుకు నిర్ణయించారు. ప్రయోగశాల నిర్మాణంతో పోలీస్ శాఖతో పాటు సిఐడి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలకు ఉపయోగ కరంగా ఉండే అవకాశం ఉంది. నిధుల లభ్యతకు అవకాశం ఉన్నా వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని తుళ్లూరుకు చెందిన రైతులు కాటా అప్పారావు, నరసింహారావు చెప్పారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక కొంతకాలం పాటు నిర్మాణ పనులు జరిగాయని, మూడు రాజధానులు ప్రకటన తర్వాత పూర్తిగా నిలిపివేశారని వారు చెప్పారు. కొద్దినెలలుగా తిరిగి పనులు మొదలు పెట్టారని, కూటమి అధికారంలోకి రావడంతో పనులు వేగవంతం అవుతాయని భావిస్తున్నామని అన్నారు.

కొబ్బరికాయలు కొడుతున్న నాయకులు

కూటమి గెలుపుపై మొక్కు తీర్చుకున్న నాయకులు

ప్రజాశక్తి - తెనాలి

కూటమి భారీ మెజారిటీతో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతున్న సందర్భముగా టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ రోడ్ లోని సీతారామస్వామి గుడిని సందర్శించారు. 111 కొబ్బరికాయలు కొట్టించారు. పూర్ణచంద్ మాట్లాడుతూ అధికారం ఉందని అడ్డగోలుగా విర్రవీగి, స్థాయికి మించి మాట్లాడిన వైసిపి శ్రేణులకు ప్రజలే గుణపాఠం చెప్పారన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడం జగన్ స్థాయిలో ఆ పార్టీ వైఫల్యాలే కారణమన్నారు. కార్యక్రమంలో వల్లూరు నరసింహారావు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కాకుమాను ఉపేంద్ర, గుమ్మడి ప్రసాద్, మునిపల్లె దుర్గాప్రసాద్, పావులూరు రాంబాబు, ఆలపాటి కిరణ్, మహేష్‌బాబు, శివరామరాజు పాల్గొన్నారు.

లోకేష్‌కు గెలుపుపై సంబరాలు.. శుభాకాంక్షలు

ప్రజాశక్తి -మంగళగిరి

రాష్ట్రంలో కూటమి విజయం, మంగళగిరిలో భారీ మెజార్టీతో నారా లోకేష్ గెలుపు సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పేరం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లోకేష్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులంతా టిడిపికి అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యులు బి.రమేష్, ఎం.గోవింద్, ఎం.రామకృష్ణ, ఎస్.పాపారావు, ఎస్.శ్రీను, బి.వాసు, వి.అన్నవరం, వి.ప్రసాద్, రామకృష్ణ, బి.తాతారావు, ఎం.రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

మంగళగిని ఎమ్మెల్యేగా ఎన్నికైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నిడుబ్రోలుకు చెందిన ఒ చర్చి పాస్టర్ ప్రిన్స్ మహేష్‌పాల్ శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టుదల, దీక్షతో మంగళగిరిలో రికార్డు మెజారిటీతో విజయం సాధించారని సత్కరించారు. రానున్న రోజుల్లో మంచి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ఎన్‌టిఆర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు, పెనుమాకకు చెందిన పాలెపు రామారావు అమరావతి కరకట్ట వద్ద ఆయన నివాసంలో శనివారం కలిశారు. మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెనుమాక, ఉండవల్లి, తాడేపల్లి పట్టణాల్లో అత్యధిక మెజార్టీ కట్టబెట్టినందుకు ప్రజలకు అభినందనలు తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ మంగళగిరి అభివృద్ధికి కృషి చేద్దామని హామీనిచ్చారు.

గురజాల ఎమ్మెల్యేను కలిసిన దానబోయిన

గురజాల ఎమ్మెల్యేగా గెలుపొందిన యరపతినేని శ్రీనివాసరావును గుంటూరులోని ఆయన నివాసంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావుయాదవ్ శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట తోట సాంబయ్య, సింకా కోటేశ్వరరావు, ఆళ్ల వెంకటనారాయణ, తోట సురేష్ ఉన్నారు.

టోల్ ఛార్జీలు, పాల ధరల పెంపు అన్యాయం

ప్రజాశక్తి-గుంటూరు

దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్నికల హడావుడిలో మునిగి ఉన్న వేళ కేంద్ర ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా ప్రజలపై భారీ భారాన్ని మోపిందని అవగాహన సంస్థ విమర్శించింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓట్ల లెక్కింపు కూడా జరగక ముందే కేంద్రం మోపిన ఈ భారాన్ని అత్యధిక మంది ప్రజానీకం గుర్తించలేదని, జేబులు ఖాళీ కావటం ప్రారంభమైన తర్వాతే ఎక్కువ మంది ఈ భారాన్ని గుర్తించారని పేర్కొన్నారు. ఏడు విడతల పోలింగ్ ప్రక్రియ జూన్ 1న ముగియగానే ఆ మరుసటి రోజు జూన్ 2న దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు కేంద్రం పెంచేసిందని, అదేరోజు ప్రభుత్వ నియంత్రణలో ఉండే సంస్థలైన అమూల్, మదర్ డైరీలు కూడా పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 855 టోల్‌ప్లాజాల్లో సగటున ఐదు శాతం టోల్‌ఫీజు పెరిగిందని కనీసం రూ.5 నుండి రూ.20 వరకూ రోజు వారీ ప్రయాణికులపై, నెలపాస్‌లున్న వారిపై రూ.100 నుండి రూ.400 వరకు భారం పెరిగిందని పేర్కొన్నారు. ఈ పెంపుదలపై పార్టీలు, ప్రజాసంఘాలు, బాధ్యత గల పౌరులు తమ నిరసనను తెలియజేయాలని కోరారు.

నరేంద్రకుమార్‌కు గ్రామ సచివాలయ మహిళా పోలీసుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చేబ్రోలు

గుంటూరు జిల్లా మహిళా పోలీస్ అసోసియేషన్ బృందం పొన్నూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన డి.నరేంద్రకుమార్‌ను శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంవిఎన్ దుర్గ, డి.మధులత, ఎ.రాధిక, టి.గీతా పావని, ఐ.శైలజ, పి.వీరమణి ఉన్నారు.

నరేంద్రకు ఎపిటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు ఎమ్మెల్యేగా ఆరోసారి భారీ మెజార్టీతో గెలుపొందిన ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను ఎపిటిఎఫ్ పొన్నూరు పట్టణ, మండల శాఖ సభ్యులు శనివారం కలిసి సత్కరించారు. సత్కరించిన వారిలో మండల అధ్యక్షులు ఎంఎం కుద్దుస్, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, జి.శివరామకృష్ణ, అన్వర్ బేగ్, బాలకృష్ణ, తమ్మీజ్, రమేష్, రాఘవ, ముస్తాక్, షేక్ బద్రుద్దీన్, షేక్ హబీబ్ ఉన్నారు.

రిటైర్డ్ ఆర్ఐ సుందర్రావు మృతి

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని పాత మంగళగిరి ప్రాంతానికి చెందిన మంగళగిరి మున్సిపాలిటీ రిటైర్డ్ ఆర్ఐ జెఎన్ఎన్ సుందర్రావు (74) శనివారం మృతి చెందారు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సుందర్రావు భౌతికకాయాన్ని పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళు లర్పించారు.

నేటి నుంచి యోగా శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ రాధాకష్ణా యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నుండి ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకృష్ణ యోగి గురూజీ శనివారం తెలిపారు. మూడు వారాలు పాటు శిబిరం కొనసాగుతుంన్నారు.

కేన్సర్ వ్యాధిపై నేడు ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు స్థానిక అరండల్‌పేట 15/1లోని సంస్థ కార్యాలయంలో 'కేన్సర్ లక్షణాలు-చికిత్స' అనే అంశంపై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్య సభలో ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణుడు డాక్టర్ సత్యశ్రీనివాస్ ప్రదాన వక్తగా పాల్గొంటారని,. ఈమధ్య బాగా ఎక్కువైపోతున్న కేన్సర్ వ్యాధుల గురించి వైద్యులు సమగ్ర అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించటం ఎలా? లక్షణాలు బయటపడితే చేయించుకోవాల్సిన చికిత్స రెండు, మూడు దశలలో కేన్సర్ వ్యాధి బయటపడితే ఏం చికిత్స తీసుకోవాలి? తదితర అనేక విషయాలపై డాక్టర్ సత్యశ్రీనివాస్ వివరిస్తారని, ఆరోగ్యాభిలాషులు అందరూ సభకు హాజరు కావాలని కోరారు.

రేపు గజల్ల సంపుటాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (మహిళా విభాగం) రాజావాసిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుప్రసిద్ధ గజల్ రచయిత్రి, ప్రపంచ రికార్డుల గ్రహీత, గజల్ క్వీన్, గజల్ వాగ్గేయకారిణి రాజావాసిరెడ్డి మల్లేశ్వరి రచించిన గజల్ల సంపుటాల పుస్తకం ఆవిష్కరణ సభ సోమవారం సాయంత్రం 6.30 గంటలకు నిర్వహిస్తామని కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ తూనుగుంట్ల రాధాబాయి, డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య ప్రారంభిస్తారని, వి.లక్ష్మీభవానీ పుస్తకాల పరిచయం చేస్తారని, అనంతరం సంగీత విద్వాంసులు పి.శాంతి నిర్మల గజల్ గానం చేస్తారని తెలిపారు.

రవికుమార్‌ను సత్కరిస్తున్న కాలేజి ప్రిన్సిపాల్ తదితరులు

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై హిందూ ఫార్మసీలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో దేశంలోని బహుళజాతి సంస్థలు, స్వదేశీ ఔషధ రంగంలో నూతన వ్యవస్థాపకతలకు సంబంధించిన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ మాడ్యూల్ మేనేజర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులకు ఔషధ తయారీ, భద్రపరచటం, పంపిణీ, పరిశోధనలు, కమ్యూనిటీ ఫార్మసీ లాంటి రంగాల్లోని ఉపాధి అవకాశాలను, ఔషధ రంగంలో నూతన పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వరంగ బ్యాంకుల వారు అందించు లోన్, ప్రోత్సాహకాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి.డైరెక్టర్ పి.సీతారామయ్య, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ కోఆర్డినేటర్ సిహెచ్.ప్రసాదరావు పాల్గొన్నారు.

22న గిరిప్రదక్షిణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-గుంటూరు

అరుణాచలంలో ఈనెల 22వ తేదీన పౌర్ణమి సందర్భంగా జరిగే గిరిప్రదక్షణ మహోత్సవాలకు గుంటూరు-2 డిపో నుండి స్పెషల్ హైటెక్ పుష్‌బ్యాక్ బస్ ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ షేక్ అబ్దుల్‌సలామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు ఈనెల 20వ తేదీ రాత్రి 9.15 గంటలకు గుంటూరులో బయలుదేరి, 21న శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదేరోజు రాత్రి అక్కడ నుండి బయలుదేరి పౌర్ణమి రోజైన 22న అరుణాచలం చేరుకుంటుందన్నారు. అదేరోజు అరుణాచలేశ్వరుని దర్శించుకొన్న తర్వాత 22వ తేదీ సాయంత్రం అరుణాచలంలో బయలుదేరి 23వ తారీకు ఉదయం 6.30 గంటలకు గుంటూరు చేరుతుందని తెలిపారు. ఈ సర్వీస్‌కు 96164 నంబర్ ద్వారా ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కల్పించామని, ఒక్కో టికెట్ ధర 2420 అని తెలిపారు. అదనపు సమాచారం కోసం 73828 97459, 7382896403, 7382894409 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న నూతి బాపయ్య చౌదరి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ముద్దన నగరాజకుమారి.. సత్కారం పొందుతున్న డాక్టర్ ఆళ్ల శ్రీవాణి

మహిళల అభ్యున్నతే సమాజాభివృద్ధి

- తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం కుట్టు శిక్షణలో వక్తలు
- రెండో బ్యాచ్ శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నాట్స్ మాజీ అధ్యక్షులు నూతి బాపయ్యచౌదరి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ దోహదపడుతుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సహకారంతో మహిళలకు నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ రెండవ బ్యాచ్‌ను నాట్స్ మాజీ అధ్యక్షులు బాపయ్య చౌదరితో కలిసి కెఎస్ లక్ష్మణరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ డి.రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నాట్స్ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిందని, బాపయ్య చౌదరి పెదనందిపాడు చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేకసార్లు కంటి వైద్యశిబిరాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం బహుముఖ కార్యక్రమాల రూపకల్పన ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. బాపయ్య చౌదరి మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించే విధంగా తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ద్వారా కుట్టు శిక్షణను ఇవ్వటం హర్షణీయమన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వెనకబడిన, గిరిజన, పేద, బలహీన వర్గాలకు వారు అభ్యున్నతి సాధించేలా నాట్స్ కార్యక్రమాల రూపకల్పన చేసినట్లు తెలిపారు. విజ్ఞాన కేంద్రంలో మొదటి బ్యాచ్లో కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళల్లో 10 మందికి నాట్స్ ద్వారా కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు నాట్స్ సహకారం ఉంటుందని చెప్పారు. మాజీ ఎంపీపీ ముద్దన నగరాజకుమారి మాట్లాడుతూ మహిళలు తమ స్వశక్తితో ఆదాయం పెంపొందించుకోవడానికి, తద్వారా కుటుంబ అవసరాలు తీర్చుకునేందుకు కుట్టు శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలు అభ్యున్నతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రమేష్‌బాబు మాట్లాడుతూవిజ్ఞాన కేంద్రం ద్వారా బాలలకు వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్ నిర్వహించామని, దాతల సహకారంతో త్వరలో కంప్యూటర్ శిక్షణను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలను ఎప్పుడూ అందిస్తామని చెప్పారు., మొదటి బ్యాచ్లో కుట్టు శిక్షణ నేర్చుకున్న ఐదుగురికి ఉచితంగా ఎలక్ట్రికల్ మోటార్లను ఈ సందర్భంగా అందించారు. అనంతరం మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, దాసరి శేషగిరిరావు, అరవపల్లి కష్ణమూర్తి, కాపు శ్రీనివాస్, గేరా మోహన్‌రావు, శీలం అంకారావు మాట్లాడారు. అనంతరం స్థానిక పిఎఎస్ కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం వీరరాఘవయ్య భార్య, వివిఐటి కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఆళ్ల శ్రీవాణికి 'రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డ్' వచ్చిన సందర్భంగా లక్ష్మణరావు, బాపయ్య చౌదరి, నగరాజకుమారి సత్కరించారు. మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని తమ రంగాల్లో విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ జంపని రామారావు, కో-కన్వీనర్ కొత్త వెంకటశివరావు, బాపయ్య చౌదరి తల్లిదండ్రులు నూతి సుబ్బారావు, నూతి సీతాదేవి, విజ్ఞాన కేంద్రం సభ్యులు కాపు వెంకట సుబ్బారావు, చుక్కా యానాదులు, ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, బండి శంకరయ్య, నల్లమోతు రాజేంద్ర, బండి భోగేశ్వరరావు, కొల్లా సీతారామయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

వీక్షణం

రాజధాని జిల్లాల్లో వైసిపి ఘోర పరాజయం

రాజధాని జిల్లాల్లో వైసిపి ఘోర పరాజయంపాలైంది. 2019 ఫలితాలతో పోలిస్తే ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఒక్కస్థానం కూడా నిలబెట్టులేకపోయింది. మూడు రాజధానుల నినాదం వైసిపికి తీవ్ర నష్టం చేకూర్చింది. రాజధానిని మార్చినా ప్రజలు పెద్దగా పట్టించుకోరని కేవలం ఒక్కటి రెండు నియోజకవర్గాల్లో కొద్ది ప్రభావం ఉంటుందంటూ వైసిపి నాయకులు వారికి వారే ప్రశ్న, జవాబులతో సర్దుకుపోయారు. ప్రజలు మాత్రం వైసిపికి దిమ్మెతిరిగే తీర్పును ఇచ్చారు. రాజధాని అమరావతి మార్పు ప్రభావం రెండు ఉమ్మడి జిల్లాల్లోనే కాదు..కోస్తా ప్రాంతంలో అన్ని జిల్లాల్లోనూ కన్పించింది. దీంతో కోస్తాలో వైసిపిఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

2019 ఎన్నికల్లో ఎన్నికల్లో జనసేన విడిగాపోటీ చేయడం, బిజెపితో టిడిపి విబేధించడం వల్ల కొన్ని సామాజిక తరగతుల ఓట్లు వైసిపికి అనుకూలంగా వచ్చాయి. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మారిన రాజకీయ సమీకరణలతో వైసిపికి కొన్ని తరగతుల ప్రజలు దూరమయ్యాయి. జనసేన, బిజెపికి అభిమానించే సామాజిక వర్గాల ఓట్లు టిడిపికి అనుకూలంగా రావడం వల్ల వైసిపికి ఉమ్మడి గుంటూరు జిల్లాలో కోలుకోలేని దెబ్బతగిలింది. రాజధాని జిల్లాల్లో నష్టపోతామని తెలిసి ఈ అంశంపై చర్చలేకుండా చేశారు. కానీ ప్రజా తీర్పు మాత్రం వైసిపికి వ్యతిరేకంగానే వచ్చింది. ప్రతిపక్షంలో ఉండగా అమరావతినే రాజధానిగా ఆమోదించి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించడంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. దీంతో అమరావతి నిర్వీర్యం అయి రైతులు ఆందోళన బాటపట్టారు. ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగించాలని కోరుతూ రైతులు 1630 రోజులపాటు సుదీర్ఘకాలం ఉద్యమించారు. మూడు రాజధానుల అంశంపై గత నాలుగున్నరేళ్లుగా ఉద్యమం జరుగుతున్నా ఈ ఉద్యమాన్ని హేలన చేయడం, పెయిడ్ ఆర్టిస్టులంటూ రైతులపై నిందలు వేయడం, రియల్టర్లు నడిపిస్తున్నారని ఎదురుదాడి చేయడం ద్వారా వైసిపి అభ్యర్థులంగా చిత్తుగా ఓడిపోయారు. మంగళగిరిలో నారా లోకేష్ 91 వేల ఓట్ల ఆధిక్యతతో గెలవగా తాడికొండలో తెనాలి శ్రావణ్‌కుమార్ 39 వేల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు.

రాజధాని నిర్వీర్యం వల్ల నిర్మాణ రంగం దెబ్బతినడంతో భవననిర్మాణ కార్మికులు, నిర్మాణ దారులు, ఈ రంగాలపై ఆధారపడిన ఇతర వర్గాలు వారుకూడా వైసిపికి దూరం అయ్యారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎంపి అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లు వైసిపికి తీవ్రంగా నష్టపరిచాయి. బాపట్ల అభ్యర్థి నందిగం సురేష్‌పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండగా ఆయన్ను కొనసాగించి సానుకూలత ఉన్న వి.బాలశౌరి, లావు శ్రీకృష్ణదేవరాయులను మార్చడం కూడా తీవ్ర నష్టం జరిగింది. గుంటూరు ఎంపి అభ్యర్థి కిలారి రోశయ్య గట్టిగా పోటీ ఇవ్వలేరని తెలిసినా పార్టీ అధిష్టానం ఏమాత్రం పట్టించుకోలేదు. తాము అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని అతిగా ఊహించుకున్న వైసిపి అభ్యర్థులకు ఊహించనిరీతిలో ఘోర పరాజయం ఎదురయింది. కేవలం కొన్ని సంక్షేమ పథకాల ద్వారా ఏడాదికి రూ.20 వేలనుంచి రూ.50 వేల వరకు సాయం అందిస్తే ఇక తాము ఏమి చేయక్కర్లేదన్న భావనతో ఉండిపోయిన వైసిపి నాయకత్వం క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను ఏమాత్రం పట్టించుకోలేదు.

సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్పు వ్యవహారం ఆ పార్టీకి తీరని నష్టం చేసింది. ప్రధానంగా ఇసుక విధానం అస్తవ్యస్తంగా చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఇసుక దొరక్క తీవ్ర ఇబ్బంది పడ్డారు. అంతేగాక నిర్మాణ రంగం దెబ్బతింది. భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయా తరగతులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల కంటే తమకు పనులు లేక ఎక్కువగా నష్టం జరుగుతుందేనే భావన పేద వర్గాలు గ్రహించాయి. దీంతో పేదవర్గాల్లో కూడా వ్యతిరేకతకు దారితీసింది. పంచాయతీలకు నిధులు లేకుండా చేయడంపై వైసిపి సర్పంచులే చాలామంది ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు. సర్పంచ్‌లకు వైసిపి ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వకపోవడం తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేకత పెరగడానికి బాగా దోహదపడింది. అంతేగాక ల్యాండ్ టైటిలింగ్ యాక్టు గ్రామాల్లో వైసిపిని బాగా దెబ్బతీసింది.

(ఎ.వి.డి.శర్మ)